# కరెంట్ అఫైర్స్ టెస్టు -10

**(1.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, నవీన్ పట్నాయకు 2021, నవంబరు 9న ఒడిశా సచివాలయం లోక్ సేవా భవన్లో సమావేశమయ్యారు.

బి) వంశధార, జంఝావతి రిజర్వాయర్, నేరడి బ్యారేజీ, పోలవరం ప్రాజెక్టు, బహుదా రిజర్వాయర్ జల వివాదాలు, సరిహద్దు సమస్య, బలిమెల, అప్పర్ సీలేరులో జల విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించిన ఎన్వోసీలు తదితర అంశాలపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించారు.

సి) దీర్ఘకాలంగా ఉన్న సమస్యల పరిష్కారానికి రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో జాయింట్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రకటించారు.

డి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ, ఒడిశా ప్రభుత్వ కార్యదర్శి సురేష్ చంద్ర మహాపాత్ర.

(A.) ఎ, డి (B.) ఎ, బి (C.) ఎ, బి, సి (D.) పైవన్నీ

**(2.)** భారతదేశంలో మొట్టమొదటి వాటర్ విల్లాలను(water villas) ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు?

(A.) లక్షద్వీప్ (B.) డామన్ అండ్ డయ్యూ
(C.) అండమాన్ మరియు నికోబార్ దీవులు (D.) పుదుచ్చేరి

**(3.)** 82వ అఖిల భారత స్పీకర్ల సదస్సును ఎక్కడ నిర్వహించారు?

(A.) సిమ్లా (B.) ఢిల్లీ (C.) ఆగ్రా (D.) కోల్ కతా

**(4.)** అగ్ని-పి బాలిస్టిక్ క్షిపణిని 2021, డిసెంబరు 18న భారత్ విజయవంతంగా పరీక్షించింది. అగ్ని-పిలో పి అంటే? (ఒడిశా తీరానికి చేరువలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దీవి నుంచి దీన్ని పరీక్షించారు. అగ్ని-పి రెండంచెల క్షిపణి. అణ్వస్త్రాన్ని మోసుకెళ్లే సామర్థ్యం దీనికి ఉంది. ఇది 1000 నుంచి 2000 కి. మీ. దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. ఈ క్షిపణిని పరీక్షించడం ఇది రెండోసారి. తొలిసారిగా 2021, జూన్ 28న ప్రయోగించారు).

(A.) ప్రైమ్ (B.) పీస్ (C.) పెర్ఫార్మ్ (D.) పీక్

**(5.)** దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్"లో భాగంగా కేంద్ర వాణిజ్యశాఖతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం" ది ఎక్స్పోర్ట్ ట్రేడ్ కార్నివాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" పేరిట. వాణిజ్య ఉత్సవాన్ని ఎక్కడ నిర్వహించింది?

(A.) విజయవాడ (B.) విశాఖపట్టణం

(C.) తిరుపతి (D.) రాజమహేంద్రవరం

**(6.)** తమిళనాడు ప్రభుత్వం చెపట్టిన పట్టణ పేదలకు స్థిరమైన గృహనిర్మాణ ప్రాజెక్ట్ కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఎంత మొత్తంలో రుణాన్ని అందించేందకు ఆమోదం తెలిపింది?

(A.) 150 మిలియన్ డాలర్లు (B.) 300 మిలియన్ డాలర్లు

(C.) 200 మిలియన్ డాలర్లు (D.) 250 మిలియన్ డాలర్లు

**(7.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) సరిహద్దులు దాటి వచ్చి దాడులకు పాల్పడే చైనా సైన్యానికి చెక్ పెట్టేందుకు భారత సైన్యం సరికొత్త ఆయుధాలు సిద్ధం చేసింది. ఈ సాధనాలు ప్రత్యర్థి ప్రాణాలకు హాని కలిగించవు, కేవలం షాక్ కలిగిస్తాయి.

బి) త్రిశూల్, వజ్ర, శాపర్ పంచ్, దండ్, భద్ర పేరిట ఈ సరికొత్త ఆయుధాలను తయారు చేసింది.

సి) నోయిడాలోని అపాస్టెరాన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే అంకుర సంస్థ వీటిని రూపొందించింది.

(A.) ఎ మాత్రమే (B.) ఎ, సి (C.) సి మాత్రమే (D.) పైవన్నీ

**(8.)** అంతర్జాతీయ వన్డేల్లో సెంచరీ (121 నాటౌట్) సాధించిన పిన్న వయస్కురాలిగా (16 ఏళ్లు) రికార్డులకెక్కింది ఎవరు?

(A.) 'మిథాలీరాజ్ (B.) సోఫీ ఎక్లెస్టోన్ ము.

(C.) సోఫీ మోలినిక్స్ (D.) అమీ హంటర్

**(9.)** 2022 ఏడాది ఆస్కార్ అవార్డుల (94వ ఆస్కార్ అవార్డులు)కు సంబంధించి విదేశీ విభాగంలో భారతదేశం తరపున పోటీలో నిలవడానికి ఈ క్రింది వాటిలో ఏ చిత్రం ఎంపికైంది ?

(A.) బ్రిడ్జ్ (అస్సామీ) (B.) సర్దార్ ఉద్దమ్ (హిందీ)

(C.) నాయాళ్ (మలయాళం) (D.) కూళాంగల్ (తమిళం)

**(10.)** ప్రతిష్టాత్మక ఫోర్బ్స్ పత్రిక ప్రచురించే ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన 100 మంది మహిళల జాబితాలో చోటు దక్కించుకున్న ఇద్దరు భారతీయులు ఎవరు.?

(A.) కిరణ్ మజుందార్ షా (42వ స్థానం), రేణుకా రామనాథ్ (84వ -స్థానం)

(B.) శిఖాశర్మ (54వ స్థానం), స్వాతి. పిరామల్ (76వ స్థానం)

(C.) నిర్మలా సీతారామన్ (37వ స్థానం), ఫల్గుణి నాయర్ (88వ స్థానం)

(D.) చందా కొచ్చర్ (48వ స్థానం), చిత్రా రామక్రిష్ణ (93వ స్థానం)

**(11.)** ప్రపంచ చెస్ చరిత్రలో గ్రాండ్ మాస్టర్ (జీఎం), పిన్న వయస్కుడిగా (12 సం|రాల 4 నెలలు) ఎవరు నిలిచారు?

(A.) అభిమన్యు మిశ్రా సినీ (B.) సెర్జీ కర్జాకిన్

(C.) గూకేశ్ దొమ్మరాజు (D.) జవాకీర్ సిండరోవ్

**(12.)** డోర్‌స్టెప్ బిల్లు చెల్లింపుల సేవను ప్రారంభించేందుకు NPCIతో జతకట్టిన బ్యాంక్?

(A.) IPPB (B.) SBI (C.) IDBI (D.) PNB

**(13.)** సర్వస్వాన్ని కోల్పోయి పరాయి దేశాన్ని ఆశ్రయించే శరణార్థుల వ్యధ, వలసవాద దుష్ప్రభావాలను రాజీలేని విధంగా, కరుణాత్మకంగా అద్భుత రీతిలో అక్షర రూపాన్ని ఇచ్చిన ఎవరికి నోబెల్ సాహిత్య పురస్కారం లభించింది?

(A.) అబ్దుల్ రజాక్ గుర్నా (టాంజానియా) (B.) లూయిస్ గ్లుక్ (అమెరికా)

(C.) పీటర్ హ్యాండ్ కే (ఆస్ట్రేలియా) (D.) ఒల్గా తొకరుట్టి (పోలాండ్)

**(14.)** కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ న్యూఢిల్లీలో విడుదల చేసిన "లాజిస్టిక్స్ ఈజ్ అక్రాస్ డిఫెరెంట్ స్టేట్స్ (LEADS)-2021" నివేదిక ప్రకారం రాష్ట్రాల ర్యాంకులను జతపరుచుము?

| | |
|---|---|
| 1) ఆంధ్రప్రదేశ్ | ఎ) 1వ ర్యాంక్ |
| 2) తెలంగాణ | బి) 9వ ర్యాంక్ |
| 3) పంజాబ్ | సి) 2వ ర్యాంక్ |
| 4) గుజరాత్ | డి) 10వ ర్యాంక్ |
| 5) హరియాణా | ఇ) 3వ ర్యాంక్ |

సరైన జవాబును గుర్తించండి ?

(A.) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-2
(B.) 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
(C.) 1-బి, 2-డి, 3-ఇ, 4-ఎ, 5-సి
(D.) 1-డి, 2-బి, 3-ఎ, 4-ఇ, 5-సి

**(15.)** భారత ప్రభుత్వం ఏ సంస్థకు ప్రతిష్టాత్మకమైన 'మహారత్న' హోదాను కల్పించింది?

(A.) పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్
(B.) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(C.) సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్
(D.) భారత్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

**(16.)** భారత పురుషుల, మహిళల హాకీ జట్లకు ప్రధాన స్పాన్సర్ గా మరో పదేళ్ల పాటు తమ రాష్ట్రమే కొనసాతుందని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు?

(A.) గుజరాత్ (B.) ఉత్తర్ ప్రదేశ్ (C.) ఒడిశా (D.) పశ్చిమ్ బంగా

**(17.)** "డీప్ డైవ్" పేరుతో ప్రపంచంలోనే అత్యంత లోతైన స్విమ్మింగ్ పూల్ ను ఇటీవల ఏ దేశంలో నిర్మించారు?

(A.) దుబాయ్ (B.) చైనా (C.) ఉత్తర కొరియా (D.) రష్యా

**(18.)** గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్-2021 ర్యాంకింగ్స్ లో 36.)4 స్కోరుతో భారతదేశం 46వ స్థానంలో నిలవగా మొదటి 5 స్థానాల్లో నిలిచిన దేశాలేవి?

(A.) 1-స్విట్జర్లాండ్, 2-స్వీడన్, 3-అమెరికా, 4-బ్రిటన్, 5 రిపబ్లిక్ ఆఫ్ కొరియా
(B.) 1-అమెరికా, 2-జపాన్, 3-ఇండోనేషియా, 4-రష్యా, 5-చైనా
(C.) 1-చైనా, 2-కాంగో, 3-దక్షిణకొరియా, 4-స్వీడన్, 5-జర్మనీ
(D.) 1-ఫ్రాన్స్, 2-జపాన్, 3-బ్రిటన్, 4-అమెరికా, 5-నెదర్లాండ్

**(19.)** ఉప-సహారా ఆఫ్రికాలోని 13 దేశాలలో ఆహార భద్రతను మెరుగుపరిచినందుకు 2021 ఆఫ్రికా ఫుడ్ ప్రైజ్‌ని దక్కించుకుంది?

(A.) అంతర్జాతీయ ఆహార విధాన పరిశోధన సంస్థ (IFPRI)

(B.) అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (IRRI)

(C.) సెమీ-అరిడ్ ట్రాపిక్స్(స్వల్ప శుష్క ఉష్ణమండలాల) కోసం అంతర్జాతీయ పంటల పరిశోధన సంస్థ (ICRISAT)

(D.) అంతర్జాతీయ మొక్కజొన్న, గోధుమ మెరుగుదల కేంద్రం (CIMMYT)

**(20.)** భారతదేశం నుంచి రక్షణ వస్తువుల సేకరణ కోసం ఏ దేశంతో ఎగ్జిమ్ బ్యాంక్ 100 మిలియన్ డాలర్ల క్రెడిట్ కోసం ఒప్పందం కుదుర్చుకుంది?

(A.) శ్రీలంక (B.) భూటాన్ (C.) మారిషస్ (D.) ఇండోనేషియా

**(21.)** సైనికులకు దూరవిద్య కోర్సులను అందించడానికి భారత సైన్యం ఏ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?

(A.) సహజీవన విశ్వవిద్యాలయం (B.) జమ్మూ యూనివర్సిటీ

(C.) లక్నో యూనివర్సిటీ (D.) కలకత్తా విశ్వవిద్యాలయం

**(22.)** కేంద్ర విద్యుత్ శాఖ వెలువరించిన నివేదిక ప్రకారం థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో దేశంలో వరుసగా రెండు ర్యాంకులు సాధించిన థర్మల్ ప్లాంట్స్ కింది వాటిలో ఏవి?

(A.) బందేల్ థర్మల్ పవర్ స్టేషన్, కోలాఘాట్ థర్మల్ పవర్ స్టేషన్ (పశ్చిమ బెంగాల్)

(B.) ఉకై థర్మల్ పవర్ స్టేషన్, అక్రిమోటా థర్మల్ పవర్ స్టేషన్ (గుజరాత్)

(C.) రేణుసాగర్ థర్మల్ పవర్ స్టేషన్, జవహర్‌పూర్ థర్మల్ పవర్ స్టేషన్ (ఉత్తరప్రదేశ్)

(D.) సింగరేణి థర్మల్ పవర్ స్టేషన్, తెలంగాణ జెన్ కో (తెలంగాణ)

**(23.)** భారత వైమానిక దళం కోసం 56 C-295MW రవాణా విమానాల కొనుగోలు ఒప్పందాన్ని ఏ దేశ ఎయిర్‌బస్ డిఫెన్స్, స్పేస్ కంపెనీతో కుదుర్చుకుంది?

(A.) డెన్మార్క్ (B.) స్విట్జర్లాండ్ (C.) స్పెయిన్ (D.) ఫ్రాన్స్

**(24.)** మ్యూచువల్ ఫండ్ వ్యాపారం కోసం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి.)నుండి ఇటీవల ఏ కంపెనీ సూత్రప్రాయంగా ఆమోదం పొందింది?

(A.) బజాజ్ ఫిన్‌సర్వ్ (B.) బజాజ్ ఫైనాన్స్

(C.) స్టార్ క్యాపిటల్ ఫైనాన్స్ (D.) మోతీలాల్ ఓస్వాల్

**(25.)** ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో జరిగిన ప్రపంచకప్ స్టేజ్-3 టోర్నమెంట్ లో మూడు స్వర్ణ పతకాలు గెలుచుకున్న తొలి భారతీయ ఆర్చర్ గా ఎవరు రికార్డు నెలకొల్పారు ?

(A.) అంకితా బకత్ (B.) దీపిక కుమారి

(C.) క్రిష్ణ దాస్ (D.) ముస్కాన్ కిరార్

**(26.)** గర్భధారణ ద్వారా తన అనుభవాలను వివరించే 'ప్రెగ్నెన్సీ బైబిల్' పుస్తకం ఎవరు రాశారు?

(A.) కరీనా కపూర్ (B.) అనుష్క శర్మ (C.) శిల్పా శెట్టి (D.) అమృత రావు

**(27.)** మహిళల రక్షణ, భద్రత లక్ష్యంగా జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఏర్పాటు చేసిన జాతీయ హెల్ప్‌లైన్ నంబర్?

(A.) 6827170170 (B.) 7827170170

(C.) 8827170170 (D.) 9827170170

**(28.)** జపాన్ నూతన ప్రధాన మంత్రిగా ఎవరు ఎన్నికయ్యారు?

(A.) ఫుమియో కిషిద (B.) యెకియో ఎడానో

(C.) యోషిహిదె సుగా (D.) ఫుసుడో సుకిగా

**(29.)** మిషన్ కాకతీయ పథకంలో పునరుద్ధరించిన చెరువులను ఆన్ లైన్ ద్వారా పర్యవేక్షించడానికి రూపొందించిన "మిషన్ కాకతీయ ఆన్ లైన్ మానిటరింగ్ సిస్టం" విధానం జాతీయ స్థాయిలో ఏ అవార్డును దక్కించుకుంది ?

(A.) జలశక్తి అభియాన్ (B.) రఫీ అహ్మద్ కిదాయ్

(C.) స్కోచ్ (D.) గ్రౌండ్ వాటర్ ఆగ్మెంటేషన్ అవార్డు

**(30.)** రెండు నెలల్లో ఆస్ట్రియా మూడో ఛాన్సలర్‌గా ప్రమాణ స్వీకారం చేసినది?

(A.) కార్ల్ నెహమ్మర్ (B.) ఏంజెలా మెర్కెల్

(C.) క్రిస్టీనా జార్జియా (D.) ఏంజెలియా జోలీ

**(31.)** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2021-22.భారత వృద్ధిని ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) ఎంత శాతంగా అంచనా వేసింది?

(A.) 10.5 శాతం (B.) 10 శాతం (C.) 9.5 శాతం (D.) 9 శాతం

**(32.)** BBCస్పోర్ట్స్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2021ని ఎవరు గెలుచుకున్నారు?

(A.) ఎమ్మా రాడుకాను (B.) జెన్ బీట్
(C.) ఆడమ్ రిలే (D.) చార్లెస్ బ్రిక్స్

**(33.)** భారత సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి, నీతి ఆయోగ్-2020 సంవత్సరానికి గాను విడుదల చేసిన నివేదికలో తెలంగాణ లైఫ్ ఆన్ ల్యాండ్" విభాగంలో ఎన్నవ స్థానంలో నిలిచింది ?

(A.) మొదటి స్థానం (B.) నాలుగో స్థానం (C.) రెండవ స్థానం (D.) మూడవ స్థానం

**(34.)** మెనింజైటిస్‌ను ఓడించడానికి WHO, అనుబంధ సంస్థలు ఏ సంవత్సరాన్ని గ్లోబల్ రోడ్‌మ్యాప్‌గా నిర్ణయించాయి?

(A.) 2025 (B.) 2028 (C.) 2029 (D.) 2030

**(35.)** ప్రపంచంలో రెండో అతిపెద్ద పునరుద్ధరించబడిన అత్యాధునిక జాతీయ జీన్ బ్యాంక్ను ఎక్కడ ప్రారంభించారు?

(A.) పశ్చిమ బెంగాల్ (B.) ఒడిశా (C.) కర్ణాటక (D.) న్యూఢిల్లీ

**(36.)** రహదారుల ప్రమాదానికి కారణాలను విశ్లేషించడం, బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించడంపై ఏ ఐఐటీ రూపొందించిన "ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డాటాబేస్ (IRAD) విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది ?

(A.) ఐఐటీ - మద్రాసు (B.) ఐఐటీ - ఖరగ్ పూర్
(C.) ఐఐటీ - బాంబే (D.) ఐఐటీ - ఢిల్లీ

**(37.)** కింది వానిలో సరైన వాటిని గుర్తించండి ?

ఎ) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ వృద్ధాప్య పింఛన్లను 2,250 నుంచి 2500కు పెంచుతున్నట్లు డిసెంబర్ 14న ప్రకటించారు.

బి) వైఎస్సార్ పెన్షన్ కింద పెంచిన 2500 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం 2022 మార్చి 1 నుంచి అమలు చేయనుంది.

(A.) ఎ మాత్రమే సరైనది (B.) పై రెండు సరైనవే
(C.) బి మాత్రమే సరైనది (D.) పై రెండు సరైనవి కావు

**(38.)** భారతదేశంలోని ఎన్ని టైగర్ రిజర్వ్ లు గ్లోబల్ కన్జర్వేషన్ స్టాండర్డ్స్ అక్రిడిటేషన్ గుర్తింపును పొందాయి?

(A.) 10 (B.) 11 (C.) 12 (D.) 14

**(39.)** మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్ ఇనిషియేటివ్ అయిన 'సుకూన్' ను ఏ రాష్ట్ర /యూటీ ప్రభుత్వం ప్రారంభించింది?

(A.) జార్ఖండ్ (B.) మధ్యప్రదేశ్ (C.) ఢిల్లీ (D.) జమ్ము, కశ్మీర్

**(40.)** క్రింది వాటిలో సరైన వాటిని గుర్తించండి?

ఎ) నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని CBIT కళాశాలలో అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది.

బి) ఈ కేంద్రం ఆధ్వర్యంలో వచ్చే ఐదేళ్ళలో ఆవిష్కరణలు, అంకుర సంస్థలను ప్రోత్సహించేందుకు CBIT, నీతి ఆయోగ్ సంయుక్తంగా 4.51 కోట్లు వెచ్చించనున్నాయి.

(A.) బి మాత్రమే సరైనది (B.) ఎ మాత్రమే సరైనది
(C.) పై రెండూ సరైనవే (D.) పై రెండూ సరైనవి కావు.

**(41.)** 81 ఇన్నింగ్స్‌లలో 14 వన్డే సెంచరీల మైలురాయిని వేగంగా చేరుకున్నది?

(A.) బాబర్ అజం (B.) హాషీమ్ ఆమ్లా (C.) డేవిడ్ వార్నర్ (D.) విరాట్ కోహ్లీ

**(42.)** 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో పాకిస్తాన్‌పై భారతదేశం సాధించిన విజయానికి గుర్తుగా 50వ విజయ్ దివస్‌ను ఎప్పుడు జరుపుకున్నారు?

(A.) డిసెంబర్ 15 (B.) డిసెంబర్ 16 (C.) నవంబర్ 15 (D.) నవంబర్ 16

**(43.)** 'పోస్ట్‌పే' ప్రారంభంతో 'ఇప్పుడే కొనుగోలు చేయి తర్వాత చెల్లించు"(Buy Now Pay Later)-BNPL విభాగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించిన కంపెనీ?

(A.) పేటీఎం (B.) మొబిక్విక్ (C.) ఫోన్‌పే (D.) భారత్‌పే

**(44.)** డిసెంబర్ 1, 2021న- 59వ రాష్ట్రావతరణ దినోత్సవాన్ని జరుపుకున్న రాష్ట్రం?

(A.) ఉత్తర ప్రదేశ్ (B.) మహారాష్ట్ర (C.) నాగాలాండ్ (D.) అసోం

**(45.)** "ద గర్ల్స్ లీడర్ షిప్ ఇండెక్స్ - 2021" సూచిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన దేశాలు కింది వాటిలో ఏవి?

(A.) తైవాన్, మయన్మార్, ఇజ్రాయెల్
(B.) ఇండోనేషియా, జపాన్, థాయ్ లాండ్
(C.) సింగపూర్, థాయ్ లాండ్, ఫిలిప్పైన్స్
(D.) వియాత్నం, మలేషియా, ఇరాన్

**(46.)** గోల్డ్ ఎక్స్చేంజ్, సోషల్ స్టాక్ ఎక్స్చేంజ్ కోసం ఫ్రేమ్‌వర్క్‌లను ఆమోదించిన సంస్థ?

(A.) సెబీ (B.) ఎన్ఎస్ఈ (C.) బీఎస్ఈ (D.) నాస్కామ్

**(47.)** ప్రపంచంలోనే అత్యుత్తమ నౌకా విధ్వంసక క్షిపణి "హార్పూన్" కు సంబంధించిన పూర్తిస్థాయి వ్యవస్థను భారత్ కు విక్రయించడానికి ఏ దేశం ఆమోదం తెలిపింది ?

(A.) అమెరికా (B.) రష్యా (C.) ఇజ్రాయెల్ (D.) జపాన్

**(48.)** ASEM (ఆసియా-యూరోప్ సమావేశం) 13వ ఎడిషన్ ఏ దేశంలో జరిగింది?

(A.) భారత్ (B.) ఇండోనేషియా (C.) మాల్దీవులు (D.) కంబోడియా

**(49.)** భారతదేశ ప్రధాన ఆర్థిక సలహాదారు పదవి నుంచి ఎవరు వైదొలిగారు?

(A.) ఉమేష్ కోరి
(B.) ముఖేష్ సిన్హా
(C.) అమితాబ్ కాంత్
(D.) కెవి సుబ్రమణ్యం

**(50.)** FiH స్టార్స్ అవార్డ్స్ 2021లో బెస్ట్ మ్యాన్ ప్లేయర్‌గా ఎంపికైనది?

(A.) హర్మన్‌ప్రీత్ సింగ్
(B.) పిఆర్ శ్రీజేష్
(C.) వివేక్ ప్రసాద్
(D.) గ్రాహం రీడ్

**(51.)** భారతదేశ ప్రధాన సైనిక ప్రదర్శన డెఫ్ ఎక్స్‌పో-2022(DefExpo-2022)ను ఎక్కడ నిర్వహించనున్నారు?

(A.) ఆగ్రా (B.) జైపూర్ (C.) గాంధీనగర్ (D.) లక్నో

**(52.)** భారతదేశంలో తొలి గురుత్వాకర్షణ తరంగాల పరిశోధనా సదుపాయాన్ని ఏ రాష్ట్రంలో ఏర్పాటు కానుంది?

(A.) మధ్యప్రదేశ్ (B.) ఉత్తరాఖండ్ (C.) ఉత్తర ప్రదేశ్ (D.) మహారాష్ట్ర

**(53.)** పంజాబ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఎవరు నియమితులయ్యారు?

(A.) చరంజిత్ సింగ్ ఛన్నీ (B.) అమరీందర్ సింగ్

(C.) భూపేందర్ పటేల్ (D.) సత్య మాలిక్

**(54.)** పురుషులు, మహిళల విభాగాలలో జూలై నెలలో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్గా ఎవరు ఎంపికయ్యారు?

(A.) గ్లెన్ మాక్స్వెల్, అలిస్సా హీలీ (B.) బాబర్ అజమ్, మిథాలీ రాజ్

(C.) షకీబ్ అల్ హసన్, స్టఫానీ టేలర్ (D.) రోహిత్ శర్మ, టామీ బ్యూమాంట్

**(55.)** ఈ క్రింది వాటిని జతపరచండి

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| 1) భారత వన్డే క్రికెట్ టీమ్ కెప్టెన్ | ఎ) సందీప్ రెడ్డి పోతిరెడ్డి |
| 2) సౌదీ అరేబియా గ్రాండ్ ప్రీ విజేత | బి) అర్జెంటీనా |
| 3) ఐసీసీ పురుషుల క్రికెట్ కమిటీ ఛైర్మన్ | సి) రోహిత్ శర్మ |
| 4) పురుషుల జూనియర్ హాకీ ప్రపంచకప్ విజేత | డి)హామిల్టన్ |
| 5) అమెరికన్ ఫుట్ బాల్ భారత జట్టు కెప్టెన్ | ఇ) సౌరభ్ గంగూలీ |

సరైన జవాబును గుర్తించండి

(A.) 1-సి, 2-డి, 3-ఇ, 4-బి, 5-ఎ (B.) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ

(C.) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి, 5-ఇ (D.) 1-సి, 2-డి, 3-బి, 4-సి, 5-ఇ

**(56.)** యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ (UNWTO) ఏ భారతీయ రాష్ట్ర గ్రామాన్ని ఉత్తమ పర్యాటక గ్రామాలలో ఒకటిగా ఎంపిక చేసింది?

(A.) వారణాసి - ఉత్తరప్రదేశ్ (B.) అలువా - కేరళ

(C.) వేలాంకని - తమిళనాడు (D.) పోచంపల్లి - తెలంగాణ

**(57.)** బృహస్పతి ఉపగ్రహమైన యూరోపాపై పరిశోధనకు నాసా ఏ అంతరిక్ష సంస్థను ఎంచుకుంది?

(A.) ఇస్రో (B.) బ్లూ ఆరిజిన్ (C.) రాస్కోస్మోస్ (D.) స్పేస్ఎక్స్

**(58.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) చైనాలో తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన చోటుచేసుకుంటోందని పేర్కొంటూ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బీజింగ్ లో జరిగే శీతాకాల ఒలింపిక్ క్రీడలను దౌత్య పరంగా బహిష్కరిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది.

బి) తమ అధికారులు, దౌత్యవేత్తలు ఎవరూ అందులో పాల్గొనబోరని, తమ క్రీడాకారులు మాత్రం క్రీడల్లో భాగస్వామ్యం వహిస్తారని బైడెన్ సర్కారు వెల్లడించింది.

సి) ఆకుస్ కూటమిలో భాగస్వాములుగా ఉన్న ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్డమ్ లతోపాటు కెనడా సైతం అమెరికా బాటలో నడుస్తున్నట్లు పేర్కొన్నాయి.

డి) అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) అధ్యక్షుడు థామస్ బాచ్.

(A.) ఎ (B.) ఎ, బి (C.) ఎ, బి, సి (D.) పైవన్నీ

**(59.)** పోలాండ్లోని వ్రోక్లాలో జరిగిన ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్షిప్లో భారత మహిళల జట్టు ఏ జట్టుపై గెలిచి బంగారు పతకాన్ని గెలుచుకుంది?

(A.) యుకె (B.) పోలాండ్ (C.) యూఎస్ఏ (D.) టర్కీ

**(60.)** నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు-2020ను ఎవరికి ప్రదానం చేశారు?

(A.) సుమన్ రావు (B.) అక్షత అరోరా (C.) ఎస్వీ సరస్వతి (D.) ఆకాంక్ష జైన్

**(61.)** భారత 75 ఏళ్ల స్వాతంత్ర్య సంబరాల్లో భాగంగా "పశుపతినాథ్-కాశీ విశ్వనాథ్ అమృత మహోత్సవ్" మోటారు సైకిల్ ర్యాలీ నవంబర్ 11న ఎక్కడి నుండి ఎక్కడికి ప్రారంభమైంది ?

(A.) నేపాల్ నుండి వారణాసికి (B.) ధనుష్కోటి నుండి ఢిల్లీ వరకు

(C.) కాశీ నుండి కన్యా కుమారికి (D.) కేదర్‌నాథ్ నుండి నేపాల్ కు

**(62.)** కాల్పనిక సాహిత్యం విభాగంలో ప్రతిష్టాత్మక బుకర్ ప్రైజ్-2021 కోసం ఈ ఏడాది 13 మంది రచయితలు పోటీ పడుతున్నారు. అయితే ఈ లాంగ్ లిస్టు లో భారత సంతతికి చెందిన సంజీవ్ సహూతా కూడా ఉన్నారు. ఆయన రచించిన నవల పేరు ఏమిటి ?

(A.) క్రైమ్ అండ్ పనీస్ మెంట్ (B.) వైట్ టైగర్

(C.) చైనా రూమ్ (D.) వోల్ఫ్ హాల్

**(63.)** "కశ్మీర్: ద క్వెస్ట్ ఫర్ పీస్ ఇన్ ఎ ట్రబుల్డ్ ల్యాండ్" పుస్తక రచయిత ?

(A.) నిర్మల్ చందర్ విజ్ (B.) కరంబీర్ సింగ్
(C.) వినయ్ శర్మ (D.) వికాస్ అవస్తి

**(64.)** "ది సినిమా ఆఫ్ సత్యజిత్ రే" పుస్తక రచయిత?

(A.) సుధా మూర్తి (B.) భాస్కర్ ఛటోపాధ్యాయ
(C.) విక్రమ్ సేథ్ (D.) చేతన్ భగత్

**(65.)** పిల్లలలో సురక్షితమైన ఇంటర్నెట్ అభ్యాసాలను పెంపొందించడానికి కామిక్ పుస్తక ప్రచురణకర్త అమర్ చిత్ర కథ భాగస్వామ్యంతో ఏ కంపెనీ ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది?

(A.) ఫేస్‌బుక్ (B.) ఐబీఎం (C.) గూగుల్ (D.) మైక్రోసాఫ్ట్

**(66.)** WTTకంటెండర్ ట్యూనిస్ 2021లో పురుషుల డబుల్స్ టైటిల్ విజేత?

(A.) జి సత్యన్, హర్మీత్ దేశాయ్ (B.) ప్రమోద్ భగత్, సునీల్ అంటిల్
(C.) అభిషేక్ వర్మ, జి సత్యన్ (D.) హర్మీత్ దేశాయ్, లియాండర్ పేస్

**(67.)** WTAఫైనల్స్ టైటిల్ 2021 గెలుచుకున్న గార్బిన్ ముగురుజా ఏ దేశానికి చెందినది?

(A.) స్పెయిన్ (B.) ఆస్ట్రేలియా (C.) సీషెల్స్ (D.) యూకే

**(68.)** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ శాశ్వత CEO గా ఎవరు నియమితులయ్యారు?

(A.) జియోఫ్ అల్లార్డిస్ (B.) మను స్వానీ
(C.) జెఫ్ బెజోస్ (D.) అనిల్ కుంబ్లే

**(69.)** సెప్టెంబర్ 10న పాటించే ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం 2021 థీమ్?

(A.) 40 సెకన్ల చర్య
(B.) ఆత్మహత్యలను నివారించడానికి కలిసి పనిచేయడం
(C.) ఒక్క నిమిషం తీసుకోండి, జీవితాన్ని మార్చుకోండి.
(D.) చర్య ద్వారా ఆశను సృష్టించడం

**(70.)** రాజ్యసభలో సభా ఉప నాయకుడిగా ఎవరు నియమితులయ్యారు?

(A.) ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ (B.) ప్రకాష్ జవదేకర్

(C.) నరేంద్ర సింగ్ తోమర్ (D.) అమిత్ షా

**(71.)** అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) ప్రకారం భారతదేశానికి అంచనా వేసిన FY22 వృద్ధి అంచనా ఏమిటి?

(A.) 9.5% (B.) 8.9% (C.) 9.1% (D.) 8.3%

**(72.)** మోసం, అధికార దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఏ సంస్థ విజిల్ బ్లోయర్ పోర్టల్‌ను ప్రారంభించింది?

(A.) సెబి (B.) నాస్కామ్ (C.) NHAI (D.) IREDA

**(73.)** ఏటా రాష్ట్రీయ ఏక్తా దివస్ లేదా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?

(A.) అక్టోబర్ 29 (B.) అక్టోబర్ 31 (C.) నవంబర్ 1 (D.) అక్టోబర్ 30

**(74.)** MotoGP ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న మొదటి ఫ్రెంచ్ వ్యక్తి ఎవరు?

(A.) మైఖేల్ ఆండ్రెట్టి (B.) ఫాబియో క్వార్టరారో

(C.) ఫ్రాన్సిస్కో బగ్నాయా (D.) కీత్ ఆండ్రూస్

**(75.)** కొత్త "ఎయిర్‌పోర్ట్ ఇన్ ఎ బాక్స్" ప్లాట్‌ఫామ్‌ను రూపొందించడానికి ఉత్తమ ఐటీ పరిష్కారాలను అందించడానికి ఏ ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్ ఐబీఎం, కిండ్రిల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు?

(A.) ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం

(B.) సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం

(C.) కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం బెంగళూరు

(D.) చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయం

**(76.)** కింది వాటిలో ఏ సంస్థ యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ కాంపాక్ట్ (UNGC)పై సంతకం చేసింది?

(A.) సాయి లైఫ్ సైన్సెస్ (B.) ఎటికో లైఫ్ సైన్సెస్

(C.) సువెన్ లైఫ్ సైన్సెస్ (D.) లక్సాయ్ లైఫ్ సైన్సెస్

**(77.)** ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించిన విధంగా బ్యాంక్ ఉద్యోగుల కుటుంబ పెన్షన్ చివరి వేతనంలో ఎంత శాతం పెంచాలి?

(A.) 15% (B.) 25% (C.) 40% (D.) 30%

**(78.)** పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పిఎఫ్ఆర్‌డిఏ)ద్వారా జాతీయ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పిఎస్) లో చేరే గరిష్ట వయస్సును 65 సంవత్సరాల నుండి ఎంతకు పెంచారు?

(A.) 72 (B.) 70 (C.) 68 (D.) 75

**(79.)** ప్రభుత్వ యాజమాన్యంలోని ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ సంస్థ.. ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్(ఈఐఎల్) మొదటి మహిళా చైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?

(A.) రోహిణి మెహ్రా (B.) రాధిక బచ్చన్

(C.) వర్తిక శుక్లా (D.) హిమాన్షి సింఘాల్

**(80.)** PMగతి శక్తి NMP అభివృద్ధి, అమలును పర్యవేక్షించడానికి ఏర్పాటు చేయబడిన కమిటీకి ఎవరు నాయకత్వం వహిస్తారు?

(A.) రాజీవ్ గౌబా (B.) నితిన్ రౌల్కర్ (C.) అభిజీత్ బెనర్జీ (D.) లోకేష్ మంగళ్

**(81.)** ఇండియన్ ఆర్మీకి రిటైల్ తనఖా రుణాలను అందించడానికి ఆర్మీ ఇన్సూరెన్స్ గ్రూప్ (AGI)తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్న బ్యాంక్?

(A.) ఐసీఐసీఐ బ్యాంక్ (B.) HDFC బ్యాంక్

(C.) యాక్సిస్ బ్యాంక్ (D.) కోటక్ మహీంద్రా బ్యాంక్

**(82.)** "వాతావారణ మార్పు - ప్రపంచ ఆరోగ్య భద్రతకు ముప్పు" పేరుతో లాన్సెట్, ఐసీఎంఆర్, ఎస్ఏఐఆర్ఎన్ సీడీ శాస్త్రవేత్తలు సంయుక్తంగా విడుదల చేసిన నివేదికలో వాయు కాలుష్యంతో ఒక్క 2019లోనే భారతదేశంలో ఎంత మంది మృతి చెందారు?

(A.) 9,07,000 లక్షలు (B.) 6,07,000 లక్షలు

(C.) 8,07,000 లక్షలు (D.) 5,07,000 లక్షలు

**(83.)** మోదీ గాంబిట్: డీకోడింగ్ మోదీ 2.0" పుస్తక రచయిత?

(A.) సంజూ వర్మ (B.) అరుంధతీ రాయ్

(C.) కరణ్ యాదవ్ (D.) వికాస్ శర్మ

**(84.)** ముఖ్యమంత్రి రేషన్ ఆప్కే ద్వార్ యోజన అమలును ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది?

(A.) మహారాష్ట్ర (B.) మధ్యప్రదేశ్ (C.) ఉత్తర ప్రదేశ్ (D.) హరియాణ

**(85.)** ఐక్యరాజ్యసమితి ప్రపంచవ్యాప్తంగా 'అంతర్జాతీయ అంటువ్యాధి సంసిద్ధత దినోత్సవం' ఎప్పుడు నిర్వహించింది?

(A.) డిసెంబర్ 25 (B.) డిసెంబర్ 15 (C.) డిసెంబర్ 27 (D.) డిసెంబర్ 22

**(86.)** నావికాదళంలో పనిచేసే సిబ్బందికి బ్యాంకింగ్ విషయంలో సహాయపడే కార్యక్రమం 'హానర్ ఫస్ట్' అములు కోసం ఏ బ్యాంక్‌తో భారత నావికాదళం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?

(A.) సౌత్ ఇండియన్ బ్యాంక్ (B.) బ్యాంక్ ఆఫ్ బరోడా

(C.) ఐసీఐసీఐ బ్యాంక్ (D.) ఐడిఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్

**(87.)** ఆహార, పానీయాల ప్రకటనలలో తప్పుదోవ పట్టించే వాదనలకు వ్యతిరేకంగా వినియోగదారులను రక్షించడానికి అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ASCI) ఎవరితో ఒప్పందం కుదుర్చుకుంది?

(A.) ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా

(B.) ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్

(C.) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(D.) బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

**(88.)** 2021 ప్రాంతీయ ఆసియా-పసిఫిక్ ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ ప్రిన్సిపల్స్ అవార్డుల వేడుకలో లీడర్‌షిప్ కమిట్ మెంట్ కోసం UN ఉమెన్స్ అవార్డును గెలుచుకున్నది?

(A.) దివ్య హెగ్డే (B.) రైమా సేన్ (C.) తాన్య శర్మ (D.) తనూజా సింగ్

**(89.)** 'యాన్ ఇన్విటేషన్ టు డై: ఎ కల్నల్ ఆచార్యా మిస్టరీ' పుస్తక రచయిత?

(A.) కాంత శర్మ (B.) మీనాక్షి గార్గ్

(C.) ప్రియాంక దావర్ (D.) తనుశ్రీ పొద్దర్

**(90.)** రవాణా సంబంధిత అన్ని సేవలను ఆన్‌లైన్లో తీసుకురావడానికి రవాణా శాఖ 'ఫేస్‌లెస్' సేవలను ప్రారంభించిన దేశంలో మొట్టమొదటి రాష్ట్రం/యుటి ప్రభుత్వం ఏది?

(A.) తెలంగాణ (B.) పుదుచ్చేరి (C.) కర్ణాటక (D.) ఢిల్లీ

**(91.)** వస్త్రాల కోసం ఉత్పత్తి-ఆధారిత ప్రోత్సాహకం (PLI) పథకాన్ని ఆమోదించిన కేంద్ర క్యాబినెట్ ఎంత బడ్జెట్ వ్యయాన్ని ప్రకటించింది?

(A.) రూ .11,091 కోట్లు (B.) రూ .10,683 కోట్లు
(C.) రూ. 10,477 కోట్లు (D.) రూ .11,276 కోట్లు

**(92.)** రెండు సంవత్సరాల వయస్సు నుండీ పిల్లలకు కోవిడ్ -19 టీకాలు వేసిన మొదటి దేశం?

(A.) ఎల్ సాల్వడార్ (B.) క్యూబా (C.) ఉక్రెయిన్ (D.) న్యూజిలాండ్

**(93.)** ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనను కేంద్రం ఏ సంవత్సరం వరకు పొడిగించింది?

(A.) ఏప్రిల్ 2022 (B.) మార్చి 2022
(C.) మే 2022 (D.) డిసెంబర్ 2022

**(94.)** ఒక అధ్యయనం ప్రకారం 2070 నాటికి నికర-జీరో నేషన్‌గా మారడానికి భారతదేశానికి ఎంత గిగా వాట్ ఇన్‌స్టాల్డ్ సోలార్ కెపాసిటీ అవసరం?

(A.) 4579 GW (B.) 6789 GW (C.) 5567 GW (D.) 5630 GW

**(95.)** మ్యూచువల్ ఫండ్‌లకు వ్యతిరేకంగా... వినియోగదారులు రూ .5 లక్షల నుంచి రూ .2 కోట్ల వరకు త్వరిత, ఇబ్బంది లేని రుణాలు పొందే సౌకర్యాన్ని కల్పించిన కంపెనీ?

(A.) బ్యాంక్ బజార్ (B.) టాటా క్యాపిటల్
(C.) ఐసీఐసీఐ సెక్యూరిటీస్ (D.) ఐడీబీఐ ఫెడరల్

**(96.)** దేశంలో లోతైన సాంకేతిక ఆధారిత పరిశోధనలను ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది వాటిలో దేనితో భాగస్వామ్యం కలిగి ఉంది?

(A.) డెల్ (B.) ఐబిఎం (C.) ఇంటెల్ (D.) ఎన్విడియా

**(97.)** భారతదేశ తొలి గ్రీన్ హైడ్రోజన్ మొబిలిటీ ప్రాజెక్టును ఎన్‌టిపిసి ఆర్ఇఎల్(NTPC REL) ఎక్కడ ఏర్పాటు చేయబోతోంది?

(A.) హిమాచల్ ప్రదేశ్ (B.) ఉత్తరాఖండ్
(C.) లడాఖ్ (D.) చండీగఢ్

**(98.)** ఏ దేశాల అధికారుల మధ్య త్రైపాక్షిక టేబుల్ టాప్ వ్యాయామం, టిటిఎక్స్ -2021(TTX-2021) జరిగింది?

(A.) భారత్, ఇండోనేషియా, అఫ్ఘనిస్తాన్ (B.) భారత్, శ్రీలంక, మాల్దీవులు

(C.) భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక (D.) భారత్, థాయిలాండ్, మారిషస్

**(99.)** కర్ణాటక బ్యాంక్ కొత్త ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?

(A.) పిఆర్ సుందరం (B.) ప్రదీప్ కుమార్ పంజా

(C.) ఎల్‌వి ప్రభాకర్ (D.) పి జయరామన్ భట్

**(100.)** మీడియా, బ్రాడ్‌కాస్టింగ్‌లో ఆత్మనిర్భర్ భారత్‌ను ప్రోత్సహించడానికి ప్రసార భారతి నెక్స్ట్‌జెన్ బ్రాడ్‌కాస్టింగ్ టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కు సహకరించిన సంస్థ?

(A.) ఐఐటీ రూర్కీ (B.) ఐఐటీ ఢిల్లీ

(C.) ఐఐటీ బొంబాయి (D.) ఐఐటీ కాన్పూర్

# కరెంట్ అఫైర్స్ టెస్టు -10

## ANSWER

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **(1.)** | D | **(2.)** | A | **(3.)** | A | **(4.)** | A | **(5.)** | A |
| **(6.)** | A | **(7.)** | D | **(8.)** | D | **(9.)** | D | **(10.)** | C |
| **(11.)** | A | **(12.)** | A | **(13.)** | A | **(14.)** | C | **(15.)** | A |
| **(16.)** | C | **(17.)** | C | **(18.)** | A | **(19.)** | D | **(20.)** | C |
| **(21.)** | B | **(22.)** | D | **(23.)** | C | **(24.)** | A | **(25.)** | B |
| **(26.)** | A | **(27.)** | B | **(28.)** | A | **(29.)** | C | **(30.)** | A |
| **(31.)** | B | **(32.)** | A | **(33.)** | B | **(34.)** | D | **(35.)** | D |
| **(36.)** | A | **(37.)** | A | **(38.)** | D | **(39.)** | D | **(40.)** | C |
| **(41.)** | A | **(42.)** | D | **(43.)** | D | **(44.)** | C | **(45.)** | C |
| **(46.)** | A | **(47.)** | A | **(48.)** | D | **(49.)** | D | **(50.)** | A |
| **(51.)** | C | **(52.)** | D | **(53.)** | A | **(54.)** | C | **(55.)** | A |
| **(56.)** | D | **(57.)** | D | **(58.)** | D | **(59.)** | D | **(60.)** | C |
| **(61.)** | A | **(62.)** | C | **(63.)** | A | **(64.)** | B | **(65.)** | C |
| **(66.)** | A | **(67.)** | A | **(68.)** | A | **(69.)** | D | **(70.)** | A |
| **(71.)** | A | **(72.)** | D | **(73.)** | B | **(74.)** | B | **(75.)** | C |
| **(76.)** | A | **(77.)** | D | **(78.)** | B | **(79.)** | C | **(80.)** | A |
| **(81.)** | C | **(82.)** | A | **(83.)** | A | **(84.)** | B | **(85.)** | C |
| **(86.)** | D | **(87.)** | A | **(88.)** | A | **(89.)** | D | **(90.)** | D |
| **(91.)** | B | **(92.)** | B | **(93.)** | C | **(94.)** | D | **(95.)** | B |
| **(96.)** | C | **(97.)** | C | **(98.)** | B | **(99.)** | B | **(100.)** | D |